శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మహాత్ముడి చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు సిటీ, అక్టోబరు 2, ప్రభాతవార్త మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ తదితరులు ఘన నివాళులర్పించారు. గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లడుతూ సత్యం, అహింసలు గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలన్నారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయన ఆయుధాలని, చేత కర్ర పట్టి, నూలు ఒడికి, మురికి వాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు ఒక్కటేనని చాటి చెప్పారన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పాలనకు చరమగీతం పాడారన్నారు. ప్రపంచమంతా గాంధీజీ విగ్రహాలున్నాయన్నారు.

మార్గ దర్శకుడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ

నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం ప్రజాసేవే ధ్యేయంగా దేశానికే మార్గదర్శకుడిగా, దేశ ప్రజలను బ్రిటీష్ పాలకుల బానిసల సంకెళ్ళ నుండి కాపాడిన మహోన్నతవ్యక్తి మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ అని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కొనియాడారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన గాంధీ జయంతిని పురస్కరించుకుని బాపూజీ చిత్రపటానికి నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాబుతో నేను, రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైకోపోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. వారు మాట్లాడుతూ బాపూజీ చేసిన సేవలు మరులేవన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, తాళ్ళపాక అనూరాధ, రాష్ట్ర నాయకుడు జడ్ శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కాకర్ల తిరుమలనాయుడు, అన్నంగి ప్రసాద్, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ కప్పిర రేవతి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎస్.పి తనిఖీలు

మనుబోలు,అక్టోబర్2,ప్రభాతవార్త:చెన్నై,కలకత్తా 16నంబర్ జాతాయరహదారిని జిల్లా ఎస్.పి తిరుమలేశ్వరరెడ్డి పరిశీలించారు.మనుబోలు నుండి నెల్లూరు వరకు పలు కూడళ్ళలో గతంలో జరిగిన రోడ్‌ప్రమాదాలను దృష్టిలోవుంచుకొని వాటి నివారణకు ఎస్.పి తిరుమలేశ్వరరెడ్డి ఈతనిఖీలు చేపట్టారు ఈసందర్భంగ వీరంపల్లి రోడ్‌లో అడిషనల్ ఎస్.పి,డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి,సి.ఐ సంఘమేశ్వరరావు,ఎస్.ఐ అజయ్‌కుమార్‌తో కలసి బ్లాక్ స్పాట్స్‌వద్ద ఎస్.పి సలహాలు సూచనలు ఇచ్చారు.రోడ్‌ప్రమాదాల నివారణకు స్వయంగ ఎస్.పి పరిశీలించడం గమనార్హం.ఎస్.పి సూచనలు అమలుచేస్తే భవిషత్‌లో జాతీయ రహదారిపై ప్రమాదాలు అరికట్టవచ్చని స్తానికులు చర్చించుకుంటున్నారు.

2024లో అధికారంలోకి రావడం తథ్యం
సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ముత్తుకూరు,అక్టోబర్2,ప్రభాతవార్త రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 2024లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ సోమవారం ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవంలో టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.రాష్ట్ర టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు తండ్రికి మద్ధతుగా దీక్షలు చేయాలని పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో,మండలాల్లో,గ్రామాల్లోనూ టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.ఈ దీక్షా శిబిరానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి,మాజీమంత్రి నారాయణ,టిడిపి రాష్ట్ర నాయకులు బీదా రవిచంద్ర,జిల్లా అధ్యక్షులు అజీజ్,సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బి.సురేష్‌నాయుడు హాజరైయ్యారు.ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఎమైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నారన్నారు.స్కిల్ డవలప్మెంట్‌కు సంబంధించి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం హాస్యాస్పందంగా ఉందని రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే టిడిపి విజయ బింభి మోగిస్తుందన్నారు.వైసీపీ గత 4సంవత్సరాల 6నెలల్లో ప్రజలకు చేసిందేమి లేదన్నారు.జగన్ పాలన చూస్తుంటే తుక్‌లక్ పాలన గుర్తొందన్నారు.జనసేన అధినేత చేస్తున్న వారాహీ యాత్రకు టిడిపి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు.కార్యకర్తలు కేసులకు భయపడకుండా ముందుకు వెళ్లాలని మంచిరోజులు వస్తాయని ఆయన కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు.అనంతరం మాజీమంత్రఇ నారాయణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో అమరావతిని అభివృద్ధి చేస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేస్తుందని,ఆంధ్ర రాష్ట్ర ప్రజలను పక్క రాష్ట్రాల వారు వచ్చి మీ రాజధాని ఎక్కడ అంటే చేప్పే పరిస్థితుల్లో లేదని ఆయన అన్నారు.మాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు.చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,సురేష్‌రెడ్డి,కొత్తపల్లి రమేష్‌శర్మ,ఆలిముత్తు,విష్ణువర్ధన్,దీనయ్య,చిన్న,ఐదు మండలాల టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు హాజరైయ్యారు.

జిల్లాలో ఎన్ఐఏ సోదాలు

నెల్లూరు క్రైమ్, అక్టోబరు 2, ప్రభాతవార్త నెల్లూరు నగరంలో, కావలి ప్రాంతాలలో సోమవారం ఉదయం నుంచి ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. కేఎన్‌పీఎస్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దొండు ప్రభాకర్‌ను ఇటీవల ఎన్ఐఏ అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావలి లో కేఎన్పిఎస్ జిల్లా అధ్యక్షులు బాలయ్యను విచారించిన ఎన్ఐఏ అధికారులు, నెల్లూరు నగరంలోని ఉస్మాన్ సాహెబ్ పేటలోని నివాసం ఉంటున్న పౌర హక్కుల సంఘం నేత ఎల్లంకి వెంకటేశ్వర్లును, ఫతేఖాన్ పేటలో నివాసం ఉంటున్న చైతన్య మహిళా సంఘం నేత అరుణమ్మ ఇంట్లో కూడా ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. గతంలో కూడా ఇదే విధంగా ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజానీకంతో పాటు పౌర హక్కుల సంఘం నేతలు కూడా ఉలిక్కిపడ్డారు.

గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి

నెల్లూరు అర్బన్, అక్టోబరు 2, ప్రభాతవార్త దేశ ప్రజలకు మార్గనిర్ధేశం చేసి, స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గం ద్వారా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సముపార్జన చేసిన మహాత్మాగాంధీజీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు దేశ వ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. 1947లోబ్రిటీష్ నుండి మనకు స్వాతంత్ర్యం రావడం జరిగిందని, దానికి ముఖ్య కారకులు మహాత్మాగాంధీ అని అన్నారు.

ఆయన జీవించిన జీవితంలో ఒక మనిషి బ్రతికున్నప్పుడు సాటి మనిషికి ఆదర్శంగా ఎలా జీవించాలి తెలియజేసిన మహావ్యక్తి మహాత్మాగాంధీ అని, ఈ రోజు కేవలం ఆయనను స్మరించుకోవడమే కాకుండా ఆయన తెలిపిన విషయాలను పరిగణలోకి తీసుకొని గాంధీజీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సదారావు, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, ఖజానా శాఖ ఏటీఓ లోకేష్‌బాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీ మాలిక్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు : మంత్రి కాకాణి

వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త పల్లెలే దేశానికి పట్టుకోమ్మలుని బాబుజీ కలలు కన్న గ్రామ స్వారాజ్యము నేటితో సాహకారం కానున్నదని గ్రామ పోలిమేరు దాటకుండా పరిపాలన సాగుతుదనిరాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మండల పరిదిలోని పారిచర్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సచివాలయం హైల్త్ క్లీనిక్‌ను ప్రారంభించారు.ముందుగా గాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ నేరుగా ఇంటి వద్దకే రేషన్,పింఛన్ అనేక రకాలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఎప్పుడు ఎవ్వరు చేయని విదంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ పేదలకు అందజేశారన్నారు.కురిచర్లపాడు గ్రామంలో గతంలో ఎన్నడులేని విదంగా 4 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.ఇళ్ల స్థలాలు సాగునీరు,రోడ్లు పూర్తి చేయటం జరిగిందన్నారు.ఎన్నో ఏళ్లుగా పెడింగ్‌లో ఉన్న భూములను రీసర్వే ద్వారా ఎవ్వరు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందజేయటం జరుగుతుందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రములు విషయంలో రాజీలేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందజేశామన్నారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు ఆరోగ్యానికి బరోసా కల్పించేలాయముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి చేపట్టడం జరిగ్దిన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలు సంక్షేమం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈకార్యక్రములో డిపివో సుస్మిత,ఎంపీడివో రమేష్‌ఉపె ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి,వైసిపి కన్వీనర్ మోహన్‌నాయడు,,సర్పంచ్‌బోజ్జా వెంకటేశ్వర్లు,బోలా భాస్కర్,మాజీ సర్పంచ్ రమణయ్య,మన్నవరపు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితంతో ఖైదీలలో పరివర్తన రావాలి

నెల్లూరు క్రైమ్, అక్టోబరు 2, ప్రభాతవార్త జైలు జీవితంతో ఖైదీలలో పరివర్తన రావాలని, విడుదలైన తరువాత సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం వెంకటాచలం మండలం కాకుటూరు వద్ద గల జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, అడిషనల్ జిల్లా సెషన్ న్యాయమూర్తి ఎన్.సరస్వతి, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటి సెక్రటరీ కే.వాణి, అడిషనల్ ఎస్పీ హిమవతి తదితరులు పాల్గొని జైలు ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం జ్యోతిప్రజ్వలన గావించి మహాత్మాగాందీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ జైలు జీవితం గడుపుతున్న ఖైదీలకు మహాత్మాగాంధీ జీవించిన జీవితం, ఆ జీవిత లక్ష్యాన్ని తెలియజేసి ఖైదీలు అంతా పరిబయటకు రావాలన్న సంకల్పంతో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజున ఖైదీ సంక్షేమ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు మహాత్మాగాంధీ

అనుసరించిన అహింసా జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. మనం పుట్టేటప్పుడు తల్లిదండ్రులు మనల్ని పెంచేటప్పుడు మనమంతా మంచివారిగానే ఎదుగుతామని, అయితే ఏదో ఒక కారణం చేత, పరిసరాల ప్రభావం వలన క్షణికావేశంలో నేరాలు చేస్తారే గాని కావాలని ఎవరు నేరం చేసి జైలుకు రారన్నారు. గతంలో నేరం చేసి జైలుకు వచ్చిన ఖైదీలకు కఠినమైన శిక్షలు అమలు చేసే వారని, నేడు ఆ పరిస్థితులు లేవని, నేరం చేసిన వారికి ఒక అవకాశం ఇవ్వాలని, వారు మంచి సత్ప్రవర్తనతో సమాజంలో జీవితాన్నికొనసాగించాలని చట్టాల్లో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. చాలా మంది ఖైదీలు జైలు జీవితం అనుభవిస్తూ డిగ్రీ పాస్ అవ్వడం సంతోషమమని, అయితే కొంత మంది ఖైదీలు గ్రూపుగా ఏర్పడి జైలు జీవితం అనంతరం బయటకు వచ్చిన తరువాత మరలా నేరాలు చేస్తున్నట్లు మీడియాలో మనమంతా చూస్తున్నామన్నారు. నేడు జైలులో అనేక వృత్తుల్లో అవసరమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు మంచి వాతావరణంలో మంచి భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఖైదీ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జైలు జీవితం అనంతరం బయటకు వచ్చేటప్పుడు మంచి ఆలోచనలతో సత్ప్రవర్తనతో బయటకు రావాలని తెలిపారు. అడిషనల్ జిల్లా సెషన్ న్యాయమూర్తి ఎన్.సర్వస్వతి మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాల ద్వారా స్వాతంత్ర్యంను తీసుకొని వచ్చిన మహనీయులు మహాత్మాగాంధీ అని, వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు.ఎస్పీ తిరుమలేశ్వం ్రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతోనే ఎవరు నేరస్తులు కారని, ఎక్కువ మంది క్షణికావేశంలో చేసిన తప్పులు వలన జైలు జీవితం అనుభవిస్తున్నారని అన్నారు. ఇష్టంగా చయనిది ఒక్క హింస మాత్రమేనని అన్నారు. నేరం చేసిన మరలా జైలుకు వచ్చే ప్రయత్నం చేయవద్దన్నారు. హింస ద్వారా వచ్చేది క్షణికమే నని, జాతిపిత మహాత్మాగాంధీ అహింసా వాదాన్ని అవలంభించారన్నారు. ఖైదీలు మంచి ప్రవర్తనతో వారి జైలు జీవితం అనంతరం జీవించేలా నేడు జైళ్లల్లో మంచి వాతావరణంలో అవసరమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లీగర్ సర్వీసెస్ అధారిటి సెక్రటరీ కే.వాణి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులు వలన జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు జాతిపిత మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ రాజేశ్వరరావు మాట్లాడుతూ జైలు జీవితం అనంతరం సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. అడిషనల్ జిల్లా సెషన్ న్యాయమూర్తి ఎన్.సరస్వతి,ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటి సెక్రటరీ కే.వాణి, అడిషనల్ ఎస్పీ హిమవతి తదితరులు జైలులో ఖైదీలకు ఇస్తున్న శిక్షణా కేంద్రాన్ని సందర్శించి ఖైదీలు తయారు చేసిన బీరువాలను, టేబుల్స్, కుర్చీలు, మంచాలు, స్టడీ చైర్స్ పరిశీలించడం జరిగింది.

జాతిపితకు ఘననివాళి

నెల్లూరు క్రైమ్, అక్టోబరు 2, ప్రభాతవార్త జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆదర్శప్రాయులు, సత్యం, శాంతి, అహింస ఆయన ఆయుధాలు, ఇతర దేశాలలో భారతదేశం గొప్పతనం తెలియజేసిన నాయకుడు, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధులు, ఆంగ్లేయుల పాలన నుండిభారతదేశానికి స్వాతంత్ర్య సాధించిన నాయకులలో అగ్రణ్యుడు అని అన్నారు. ప్రజలందరూ ఆదరించే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, అందరూ మహాత్ముని జీవిత చరిత్రలు చదవాలని సూచన చేశారు. నాటి వారి కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవనం అని పేర్కొన్నారు. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి, మురికి వాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు, కులాలు అకటే అని చాటారని తెలిపారు. గుజరాత్‌లోని పోరుబందర్‌లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించి, సత్యం, అహింసా మార్గంలో ప్రయాణించి సహాయ నిరాకరణ సత్యాగ్రహం అతని ఆయుధాలుగా మలుచుకొని అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన మహామనిషి గాందీజీ అని

అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయనచేసిన ఉద్యమాలు సంస్కరణలుకొనియాడారు. ఇవి అందరికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో మనందరం ముందుకు సాగాలని సూచించి ఆ మహావీరునికి నమస్సు మాంజలి అర్పించుకుందామని తెలిపారు.

మహాత్ముని స్ఫూర్తితో కార్పొరేషన్ అభివృద్ధిలో తోడ్పడదాం

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నెల్లూరు నగర సంస్థ అభివృద్ధి అధికారులు, సిబ్బంది తోడ్పడాలని మేయర్ స్రవంతి జయవర్ధన్, కమీషనర్ వికాస్ మర్మత్‌లు తెలిపారు. సోమవారం గాంధీజీ 154వ జయంతి పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్, కమీషనర్ మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని, అహింసాయుతమైన గాంధీజీ అడుగు జాడల్లోనే దేశం సమోన్నత ఖ్యాతిని పొందుతుందని వివరించారు. మహాత్ముని ఆశయాలతో రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ అభియాన్

కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించడం గర్వించదగ్గ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు.

కార్పొరేషన్ అధికారులు, సిబ్బందిలు సమిష్టి సహకారంతో భవిష్యత్తులో కార్పొరేషన్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆకాంక్షించారు. గాందీ జయంతి నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించి అమలు చేసిన సచివాలయ వ్యవస్థ 4 సంవత్సరాలుగా గడిచిన సందర్భంగా కార్యదర్శులు, వాలంటీర్లకు మేయర్, కమీషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. 4వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో అందరి సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లకు పంచి పెట్టారు. గ్రామ స్వరాజ్య స్థాపనకై గాంధీజీ చూపిన బాటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలతో రూపుద్దికున్న సచివాలయ వ్యవస్థ దేశంలో ఆదర్శవంతంగా నిలిచిందని మేయర్ ప్రశంసించారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పథకాల అమలు క్షేత్ర స్థాయి వరకు పారదర్శకంగా అమలు జరుగుతుందని, వాలంటీర్లు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని మేయర్, కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యాకసిరి వాసంతి, షేక్ సత్తార్ భాష, మేజర్ ఇనయాతుల్లా, టౌన్ ప్లానింగ్ సీపీ దేవికుమారి, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సూపరింటెండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పెళ్లి కుమారుడిని ఆశీర్వదించిన దొడ్డంరెడ్డి

కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త : కోవూరులోని టీఎన్‌సీ కళాశాల ప్రిన్సిపాల్ సికింధర్ కుమారుడు వివాహం సోమవారం నెల్లూరులోని హెచ్ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైసీపీతోనే

కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త : పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని, గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మార్చే ందుకు ప్రత్యేక దృష్టి సారించారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు పాటుపడి ఆ మహనీయుని అడుగుజాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సర్పంచ్ వై. విజయ, ఉపసర్పంచ్ మైనుద్దీన్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు జుబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి, కె. ప్రసాద్, రాజగోపాల్, గయాజ్, సంపత్, మునెయ్య, రమేష్, తదితరులు ఉన్నారు.

మహాత్ముని ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలి

కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త : పూజ్య బాపూజీ కన్న కలలను నెరవేర్చే బాధ్యత యువత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో ఉన్న మహాత్ముని విగ్రహానికి సోమవారం ఆ మహనీయుని 154వ జయంతిని పురస్కరించుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో గాంధీజీ కన్న కలలు నెరవేరుతున్న దాఖలాలు లేవన్నారు. అహింసాయుతమైన గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెస్తే ప్రస్తుత ప్రభుత్వం హింసా మార్గంలో పయనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బాలరవి, శివప్రసాద్‌రెడ్డి, మహేష్, నాటకరాణి వెంకట్, మల్లారెడ్డి, సీహెచ్ పెంచలయ్య, ప్రసాద్, మస్తాన్, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శివప్రసాద్ ఆచారి, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా మహత్మునికి నివాళులు

కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 154వ జయంతిని పురస్కరించుకుని ఆ మహ నీయుని చిత్రపటానికి ఎంపీపీ టి. పార్వతి పూల మాల వేసి ఘననివాళులు అర్పించారు. ఆ మహ నీయుని బాటలో నేటి యువత పయనించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మహాత్ముడు కన్న కలలు వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్ వై. విజయ, ఎంపీడీవో శ్రీహరి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, జుబేర్ బాషా, కార్యాలయ అధికార సిబ్బంది ఉన్నారు.

మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలి

గంగవరం (కోవూరు),అక్టోబర్2 ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమపార్జనకు కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోదార్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. మాధురి దీప్తి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఉన్న పాఠశాలలో జాతిపిత మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా వారి చిత్రపటాలకు పాఠశాలలోని చిన్నారులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింసే ఆదయుధంగా ఎంతో ఓర్పుతో నేర్పుతో ఆంగ్లేయులతో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సమకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతకుముందు పాఠశాలలలోని చిన్నారులు ప్రదర్శించిన మహనీయుల వేషధారణలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మహాత్మునికి కాంగ్రెస్ ఘన నివాళులు

పడుగుపాడు(కోవూరు,)అక్టోబర్ 2 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో ఉన్న మహాత్ముని విగ్రహానికి సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమపాజ్యనకు పూజ్య బాపూజీ చేపట్టిన కృష్టి ఎనలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు కూడా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

అల్లూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అల్లూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త : అల్లూరులో గాంధీ జయంతి వేడుకలను వైసిపి పార్టీ కార్యాలయంలో వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఫణికుమార్, బాబూజీ పార్కులో గాంధీ విగ్రహానికి, ఎంపిడివో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంపిడివో శ్రీదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వైసిపి పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రసి జయంతి వేడుకలు

నెల్లూరుటౌన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం జీవితాంతం కృషి చేసిన గాంధీని ఎప్పటికీ భారతావని మర్చిపోదని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు బి.వి.నగర్‌లోని ట్రస్టు కార్యాలయం నందు జాతిపిత 154వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ట్రస్టు సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ లాల్‌బహదూర్ శాస్త్రి ఇప్పటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య, ట్రస్టు సెక్రటరీ కె.మురళీమోహన్‌రాజు, కె.భరత్‌కుమార్‌రాజు, ట్రస్టు సభ్యులు రాజారెడ్డి, ప్రభాకర్‌రావు, కె.ఈశ్వరస్వామి, వెంకట్‌రెడ్డి, బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

వరికుంటపాడు,అక్టోబర్ 2,ప్రభాతవార్త : మహాత్మ గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలనీ తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి ని పురష్కరించుకొని బాపూజి చిత్ర పటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్య క్రమములో విఆర్ఓ లు,సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి ఎంపిడిఓ శ్రీదేవి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో ఈఓఆర్డి సికిందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సచివాలయాల్లో జి.కొండారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఆర్.శివకుమార్ లు గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చేసి గాంధీజి కలలు కన్న గ్రామా స్వరాజ్యాన్ని నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చారనీ కొనియాడారు. అలాగే వరికుంటపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్,పంచాయతీ కార్యదర్శి ప్రభుదాస్ లు మహాత్ముడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ గాంధీజి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

అహింసా మార్గంలోనే ఏదైనా సాధించవచ్చు

కోవూరు,అక్టోబర్2 ప్రభాతవార్త : అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చునని పూజ్య బాపూజీ నిరూపించారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం ఆయన జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా అనే ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు అయనే అన్నారు. ఈ కారణంగానే ఐక్యరాజ్యసమితి మహాత్ముని పుట్టిన రోజు అయిన అక్టోబర్ 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారని, ఇది భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. ప్రపంచమంతా మహాత్ముని అహింసా బాటలో పయనిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో హింసాత్మక సంఘటనలు ఎక్కువ కావడం దురదృష్టకరం అన్నారు. ఈ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించి వాటిని నిర్వీర్యం చేశారన్నారు. అంతుకు ముందు టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్, మురళీకృష్ణారెడ్డి, కె. గోపాల్, ఎస్‌కే నాసిర్, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, రంగారెడ్డి, మురళీ, సూర్య, యశ్వంత్, తదితరులు ఉన్నారు.

ఉదయగిరి లో టిడిపి నిరసన

ఉదయగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్ సమీపాన తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీనాయకులు సత్యమేవ జయతే దీక్షా కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకర్గం ఇన్‌చార్జి బొల్లినేని రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మగాంధీ 154 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. భావితరాలు జాతిపిత మార్గంలో నడవాలని వారు సూచించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రాష్ట్ర ప్రజలు మొత్తం గమనిస్తున్నారని వైసిపి అరాచక పాలనకు అంతిమ రోజులు దగ్గర పడ్డాయని ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడు హయాంలో అభివృద్ధి తప్ప ఎలాంటి అవకవకలు జరగలేని ఎంతో రాజకీయ అనుభవం పాలనపై పట్టు ప్రజలు శ్రేయస్సు కోరే చంద్రబాబు తప్పు చేయలేదని తెలిపారు. కక్ష పూరితమైన రాజకీయాలు మంచివి కావని రాష్ట్ర అభివృద్ధికి అవి అడ్డుగోడలుగా మారుతాయని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధే రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు నాంది కాబోతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం నిరసన కార్యక్రమాలు కూడా చేసుకోనివ్వకుండా బెదిరింపు దోరణికి దిగుతుందని ప్రజా స్వామ్యంలో ఇలాంటి ప్రభుత్వాలు ఉండకూడదని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీనాయకులను కార్యకర్తలను ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్న జాతిపితి చూపిన శాంతి మార్గంలోనే నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమానికి సంఘీభావంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబుయాదవ్,మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న,నాయకులు బొజ్జా నరసింహులు,నల్లిపోగు రాజా,కలివెల జ్యోతి అంబటి మస్తాన్, సుమన్, శివా, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త : కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రప్రథమ భారతీయ రెడ్‌క్రాస్ వాలంటీర్ మహాత్మా గాంధీ అన్నారు. 1899 నుండి 1901 వరకు జరిగిన బోయర్ యుద్దంలో మహాత్మా గాంధీ భారతీయులతో ఏర్పడిన రెడ్‌క్రాస్ వాలంటీర్ల బృందానికి నాయకత్వం వహించి యుద్ధ క్షతగాత్రులకు సేవలందించారని తెలిపారు. అందుకు ఆయన ప్రథమ చికిత్సలో శిక్షణ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, బుర్లా రఘుకుమార్‌రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కె.హరినారపరెడ్డి, కె.వి.కృష్ణారెడ్డి, పి.లోకేశ్వరరెడ్డి, టి.నవీన్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, మధుసూర్య, సాయికుమార్, జమున, బి.యస్.ప్రసాద్, శేషమ్మ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

సొసైటి కార్యాలయంలో జాతిపిత జయంతి వేడుకలు

వింజమూరు,అక్టోబరు 2 ప్రభాతవార్త : వింజమూరులోని ప్రాథమిక వ్యవసాయసహకార పరపతిసంఘ కార్యాలయంలో మహాత్మాగాంధీ154వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సొసైటి చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఆనంగి రాజేష్‌యాదవ్‌లు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సొసైటి చైర్‌పర్సన్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర్య ఉద్యమంలో గాందీజీ హింసకు తావులేకుండా అహింసా మార్గంలో మాత్రమే సత్యాగ్రహంను ఆయుధంగా మలిచి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి అఖండభారతావనికి స్వేచ్ఛ, స్వతంత్ర్యం ప్రసాదించిన జాతిపిత మహాత్మాగాంధీ అన్నారు. గాందీ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో సొసైటి సియివో మేకల రమణయ్య, సిబ్బంది ఎం.శ్రీనివాసులురెడ్డి, గని రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఎండివో కార్యాలయంలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి

అనుమనముద్రంపేట,అక్టోబరు 2 ప్రభాతవార్త ఏఎస్‌పేట మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం మండలాధ్యక్షురాలు బోయళ్ళ పద్మాజారెడ్డి ఆధ్వర్యంలో భారతజాతిపిత మహాత్మాగాంధీ , లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాందీ, శాస్త్రిల చిత్రపటాలకు ఎంపిపి, ఎంపిడివో భాస్కరరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ, శాస్త్రిలు దేశానికి అందించిన సేవలను వివరించి కొనియాడారు. ప్రస్థుత యువత లాంటి మహనీయుల అడుగుజాడల్లో నడస్తూ దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎండివో కార్యాలయ పాలనాధికారి సి.శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేబాలలో ఘనంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి

బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల పంచాయితీలో గ్రామ సర్ పంచ్ లఘంతోని బాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపితి మహాత్మగాంధీ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ బొబ్బు శంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు శశిదర్‌రెడ్డి దాతృత్వంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఎం శ్రీనివాసరావు, శివరామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, సతీష్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మహాత్ముల ఆశయాలను కొనసాగిద్దాం

ఆత్మకూరు,అక్టోబరు 2 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రిల ఆశయాలను ప్రతి ఒక్కరం కొనసాగిద్దామని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం గాంధీజయంతి కార్యక్రమాన్ని ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వారుగాంధీజీ,శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాందీ 154వ జయంతి సందర్భంగా అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని, యువత గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. లాల్‌బహుదూర్ శాస్త్రి సేవలను కూడా వారు కొనియాడారు. గాందీజీ కలలుగన్న గ్రామస్వపరిపాలనను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్య, వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, రిజ్వాన్, ముతీవూర్, బత్తిన నారాయణరెడ్డి, సురేష్‌యాదవ్, శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తాహశీల్దార్ కార్యాలయంలో గాంధీజయంతి వేడుకలు

నెల్లూరు,అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య : గాంధీజయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని స్థానిక రైల్వేఫీడర్స్ రోడ్డులోని అర్బన్ తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ నిర్మలానంద బాబు గాంధీజీ చిత్రపటానికి పూలమాలులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత గాంధీ ఆశయసాధనకు కృషిచేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రిటీష్ పరిపాలనను తలపిస్తున్న జగన్

నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం : దేశానికి స్వాతంత్రయానికి మునుపు దేశంలో బ్రిటీష్ పాలనను నేడు జగన్ పరిపాలన తలపిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్‌లు పేర్కొన్నారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా హయాత్‌బాబా, సాబిర్‌ఖాన్‌లు నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో మహాత్ముడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బ్రిటీష్ పాలకుల నుండి గాంధీతోపాటు అనేకమంది స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారని, వారు చేసిన గుర్తు చేసుకుంటూ నేడు రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచకపాలనకు ప్రజలందరు చరమగీతం పాడేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థితిగతులు మెరుగుపడాలంటే మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదల అయ్యేంతవరకు ప్రజలందరూ కలిసికట్టుగా పోరాటాలు చేస్తూ, తిరిగి ఆయనను సీఎంని చేసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో జగన్ చేసే అహింస నుండి ప్రజలను కాపాడాలని ఆ గాంధీని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ రూరల్ వాణిజ్య విభాగం నాయకుడు మునీర్‌భాషా, హపీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో సేవ్‌ది జర్నలిజం

ఉదయగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త : ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయంలో గల జర్నలిస్టు భవనంలో ఎపిజెడబ్ల్యూయుయూనియన్ తరపున సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు గౌస్‌భాషా మాట్లాడుతు పోర్ట్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిజంపై రాజకీయ పెట్టుబడిదారుల బౌతిక దాడులు జరగడం శోచనీయమని తెలిపారు. ప్రజా స్వామ్యంలో బాగంగా జర్నలిస్టులు నిర్వహిస్తున్న విధివిధానాలమీద అక్రమ కేసులు పెట్టడం వారిని ఇబ్బందకు గురి చేయడం తగదని తెలిపారు. జర్నలిస్టు వ్యవస్థ సక్రమంగా నడిచినపుడే ప్రజా స్వామానికి విలువ అని తెలిపారు. గాంధీజయంతిని పురస్కరించుకొని మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్‌నాయకులు రఘు,ప్రసాద్, కంబంపాటి వెంకట్,బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, సుబ్బారావు, మురళీ,తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు పరివర్తన చెంది నేర ప్రవృత్తికి దూరంగా వుండాలి

కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త : ఖైదీలు పరివర్తన చెంది నేర ప్రవృత్తికి దూరంగా వుండాలని పలువురు వక్తలు తెలిపారు. కావలి సబ్‌జైలులో గాంధీ జయంతి సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సోమవారం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా కావలి సబ్‌జైలు సూపరింటెండెంట్ కె. చిన్నసు బ్బయ్య, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహ ర్‌రెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. తప్పులు చేసి జైలుకు వచ్చి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. పరివర్తన చెంది జైలు నుండి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో కలిసిపోయి ఉన్నత జీవితం గడపాలని తెలిపారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి నేతలు తెలిపారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కావలి ట్రంకురోడ్డులోని గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ

ఘనంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి

బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీ పరిధిలో వైసిపి నాయకులు ఇన్న మూరి నరసింహరావు ఆద్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 154 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో్ నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుప్రజ మాట్లాడుతుజాతిపిత మహాత్మగాంధీ అహింస అనే ఆయుదంతో స్వాతంత్ర్యం తీసుకొని వచ్చారు. నేటితరం,ముందు తరాలు ఆయనను మననం చేసుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా ముంబాయి రోడ్డులో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనాన్ని ఆయన ఆదర్శలను మననం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్షు, వైసిపి నాయకులు కోదూరు మదుసూదన్‌రెడ్డి, మోర్ల భరత్‌కుమార్,మోర్ల మురళీ,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, చీర్లప్రసాద్‌యాదవ్,కంతా అనంతమ్మ ,పఠాన్ మహబూభాషా, ఆర్య వైశ్యనాయకులు ఇనుగూరు బాలయ్య, పమిడి రమేష్,ఇనుగూరు సుబ్బారావు,కౌన్సిలర్‌రాచూరు సత్యనారాయణ ,యానాదిరెడ్డి,నాగరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు బాబు ఉత్తమ అవార్డు గ్రహిత సుధీర్ , గ్రంది వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా మీరు ఇచ్చిన స్వాతంత్ర్యం ఆంధ్రాలో లేదు

నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం ఓ మహాత్ముడా దేశ ప్రజలకు బ్రిటీష్ పాలకులపై మీరు ఎన్నో పోరాటాలు చేసి తెచ్చి ఇచ్చిన స్వాతంత్ర్యం నేడు ఆంధ్రరాష్ట్రంలో అమలు కావడం లేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ మహాత్ముడి చిత్రపటానికి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు పూలమాలలు వేసి లోకేష్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో మెరుగైన పాలన అందించేందుకు మహాత్మా మరలా మీరు జన్మించాలనే నినాదంతో రాజమండ్రిలో నారా భువనేశ్వరి, డిల్లీలో నారా లోకేష్‌లు చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లు, గ్రామాల నుండి పెద్దఎత్తున గాంధీబొమ్మ సెంటర్‌లో అక్రమ అరెస్టుకు నిరసనగా శాంతియుత ర్యాలీలో చంద్రబాబుకి మద్ధతు తెలిపాలన్నారు.నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ 154 జయంతి

సంగం అక్టోబర్ 2 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ 154 జయంతిని నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ప్రసాద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనం తరం జాతిపిత చూపిన మార్గాన్ని వారు మన నం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెం బర్లు, సెక్రటరీ లక్ష్మీప్రసన్న,ఎన్ఆర్‌జిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణారావు, ఎన్ఆర్‌జిఎస్ నరేష్,వాలింటర్లు శరవణబాబు, భవ్య, పవిత్ర,కళ్యాణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

150 మద్యం బాటిల్స్ స్వాధీనం- వ్యక్తి అరెస్టు

సీతారామపురం అక్టోబర్ 2 ప్రభాతవార్త సీతారామపురం బిసి కాలనీకి చెందిన ఆదోని ఏడుకొండలు మహాత్మగాంధీ జయంతి (డ్రైడే) రోజున మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం అందడంతో సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 155 మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకున్నారు.జిల్లా జెడిటీం ,ఉదయగిరి సెబ్ అధికారులు సంయుక్తగా దాడులు నిర్వహించినట్లు సెబ్ ఎస్ఐ మురళీకృష్ణా తెలిపారు.కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరస్తామన్నారు.

కాంగ్రెస్‌నాయకుల ఆద్వర్యంలో జాతిపిత జయంతి వేడుకలు

బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో ఘనంగా జాతిపితి మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అద్యక్షులు బట్టా కిషోర్ ఆద్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. మొదట ముంబాయి రహదారిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కిషోర్ మాట్లాడుతు ఎఐసిసి,పిసిసి జిల్లా అద్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశానుసారం ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు.పెద్ద ఎత్తున ప్రజలకు అల్పాహారం అందించారు,కాంగ్రెస్‌నాయకులు హజరత్తయ్య, మైనార్టీనాయకులు బషీర్, ఖాదర్‌మస్తాన్, శ్రీనయ్య, రామయ్య, దళితనాయకులు వెంకటేశ్వర్లు, ఏసురత్నం, సురేంద్ర,సునీల్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అల్లూరులో టిడిపి నిరసన దీక్ష

అల్లూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త టిడిపి అధినేత చంద్రబాబు నా యుడు జైలులో చేపట్టిన నిరసన దీ క్షకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. అందులో భాగంగా అల్లూరు పేట బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆద్వర్యంలో మండల టిడిపి శ్రేణులు నిరసన దీక్ష చేశారు.ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు చేపట్టిన నిరసన దీక్ష సత్యమే గెలుస్తుందని మా అధినేత నమ్మకానికి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేపడు తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, బండి శ్రీని వాసులురెడ్డి, అలగర రమణయ్య, అనురాధ, రామిశెట్టి కృష్ణచైతన్య, నజీర్‌బాషా, ఆట తిరుమల, పెనుమల్లి శ్రీనివా సులురె డ్డి,కావలి వెంకయ్య, వేగూరు శ్రీనివాసులు, వెంకయ్య, అల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంతర శ్రామికుడు సర్పంచ్ దిలీప్ కుమార్

వరికుంటపాడు,అక్టోబర్ 2,ప్రభాతవార్త : ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించి,వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర శ్రామికుడి గా,అందరికి ఆదర్శంగా నిలుస్తున్న వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ పై ప్రజలు ప్రశంశల వర్షం కురిపిస్తున్నారు.సోమవారం నాడు మహాత్ముని జయంతి సందర్భంగా గ్రామంలో ప్రత్యేక స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టి తానే స్వయంగా సర్పంచ్ దిలీప్‌కుమార్ పలుగు పట్టి శ్రమదానం చేశారు.గ్రామంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేను ఉంటాను అంటూ ,తన దైన శైలిలో సమస్యలను పరిష్కరించడంలో దిలీప్ చూపుతున్న శ్రద్ధ పై గ్రామస్తులు అభినందిస్తున్నారు.తాను ఉన్నత చదువులు చదువుకొని,ప్రజలకు ఏదో చేయాలనే ఆశతోనే రాజకీయాల్లోకి రావడం ,బాబా సాహెబ్ అంబేద్కర్ గాంధీజి అడుగుజాడల్లో నడుస్తు ,ప్రజా క్షేత్రంలో తన దైన ముద్ర వేసుకుంటున్న వరికుంటపాడు సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ అందరికి ఆదర్శ నేతగా నిలుస్తున్నారు.

నేడు చోడవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

జలదంకి,అక్టోబర్2,ప్రభాతవార్తః జలదంకి మండలం చోడవరంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపు నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఒ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.స్తానకి సచివాలయ ప్రాంగణంలో జరిగే సురక్షలో గత20రోజులనుంచి గ్రామ వార్డు వాలంటీర్లు,ఎ.ఎన్.ఎమ్‌లు నిర్వహించిన సర్వేప్రకారం టోకన్లు జారీచేయబడిన రోగులు తరలివచ్చి చికిత్స చేయించుకోవాలని ఆయన కోరారు.అంతేకాకుండ సర్వేలో మిన్ అయిన వారుకూడా హాజరై వైద్యసేవలు పొందాలని ఆయన విజ్ఞప్తిచేశారు.కావున సచివాలయ పరిధి లోని అందరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈక్యాంపుకు మండలస్తాయి అధికారులు,సచివాలయ సిబ్బంది ,ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

జాతిపితకు ఘన నివాళి

జలదంకి,అక్టోబర్2,ప్రభాతవార్తః జాతిపిత మహాత్మాగాంది జయంతిని జలదంకిలో సోమవారం ఘనంగ జరువుకున్నారు.స్తానకి ఎం.పి.డి.ఒ కార్యాలయ సమావేశపు హాలులో ఎం.పి.డి.ఒ శ్రీధర్,ఎం,ఇ,ఒ శ్రీధర్‌లు మహాత్ముని చిత్రపటానకి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగ వారు మాట్లాడుతు దేశ స్వాతంత్రోజ్యంలో శాంతి,అహింసలే ఆయుదాలుగ బాపూజి సలిపిన పోరు ప్రపంచానికే మార్గ దర్శకమని కొనియాడారు.ఆమహానుభావుడు ప్రపంచానికి అహింసామార్గాన్ని ఆచరించి చూపించినవైనం ఎనలేనిదని శ్లాఘించారు.ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వై.సి.పి రధసారధి పాలవల్లి

జలదంకి,అక్టోబర్2,ప్రభాతవార్తః జలదంకి మండల వై.సి.పి కన్వీనర్‌గ పాలవల్లి మాలకొండారెడ్డిని నియ మించినట్లు ప్రచారం జోరుగ జరుగుతుంది.మండలపార్టీలో అంతర్‌గత కుమ్ములాటలు మునుపెన్నడు లేనివిదంగ రచ్చకెక్కి,వర్గాలుగ విడిపోయి కత్తులు దూసుకున్న వైనాన్ని పార్టీ హైకమాండ్ సీరియస్‌గ తీసుకొని మార్పునకు చర్యలు తీసుకున్నాట్లు పాలవల్లి వర్గీయులు చెపుతున్నారు.ఈమేరకు సోషల్‌మీడియాలోఆయన అభిమానులు అభినందనలు తెలుపుతు సోషల్‌మీడియాలో ఖుషిచేసుకుంటున్నారు.మాలకొండారెడ్డి పార్టీ ప్రతిపక్షంలో వున్న కాలంలో మండల కన్వీనర్ పాత్ర సమర్ధవంతంగ పోషించిన సీనియర్ నాయకుడని ప్రస్తు త పరిస్తితులలో మరోమారు ఆయన సమర్ధసేవలు పార్టీకి అవసరమని పార్టీగుర్తించి అద్యక్షుడిగ నియ మించారని చెబుతున్నారు.ఈమేరకు ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగో పాలరెడ్డికి వారు కృతజ్జతలు తెలుపుతు ఆకాశానికెత్తుతున్నారు.మరోవైపు ఇప్పటివరకు వరకు కన్వీనర్‌గా వున్న చేవూరి జనార్దన్‌రెడ్డి వర్గీయులు డీలాపడిపోయి పరిస్తితిపై మదనపడుతుండడం గమానార్హం.

మహాత్ములు నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తారు

నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం మహా త్ములు ఎవరైనా ప్రజల కోసం నిస్వార్ధంగా సేవ చేస్తారని, అయితే రాష్ట్రంలో ప్రజలకు సేవ చేయా ల్సిన రాజైన జగన్ విలువలు, మంచి చెడు, ధ ర్మం, న్యాయం, చట్టం అనే నీతి నాయ్యం లేకుం డా పదవీ వ్యామోహంతో రాష్ట్రాన్ని భయభ్రాం తు లకు గురిచేస్తున్నాడని తెలు గుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ మండి పడ్డాడు. సోమవారం నగరంలోని గాంధీ జయం తిని పురస్కరించుకుని గాంధీ సెంటర్లో ఉన్న మ హాత్ముడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావులు తమ ఆస్తులను సైతం వదులుకుని ప్రజాసేవే ధ్యేయంగా, నిస్వార్ధంగా సేవ చేస్తారన్నారు. నరేంద్ర మోదీ వ్యక్తిగత విషయాలను పక్కనపెడితే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో సమాజంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. స్వచ్ఛభారత్ మహా త్మాగాంధీ ఆలోచనని ఆయన ఆలోచనలు నాయకులు ఆచరింపచేశారన్నారు. మార్పు ఆచరణతోనే వస్తుంది. దేశ, రాష్ట్ర రాజకీయ నాయకుల దగ్గర నుంచి మార్పు మొదలైతే సమజాం మార్పు చెందుతుందన్నారు. రాష్ట్రంలో జగన్ పరిపాలనతో విలువలు, మంచి చెడు, ధర్మం లాంటి కనుమరుగైపోయాయని విమ ర్శించారు. గాంధీ తెచ్చిన స్వరాజ్యం అందరికీ చేరాలంటే మంచి నాయకుడ్ని ఎన్నుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ఆలోచించి జగన్ లాంటి పిచ్చి పట్టిన వ్యక్తికి కాకుండా ముందుచూపున్న చంద్రబాబు నాయుడుకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, మొయినుద్దీన్, హరి కృష్ణ, బ్రహ్మంగుప్తా, ఈదర శ్రీనివాసులు, నారా శ్రీనివాసులు నాయుడు, ఖజానా బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతిపిత మహాత్మగాంధీ 154 జయంతి వేడుకలు

సీతారామపురం అక్టోబర్ 2 ప్రభాతవార్త మండలకేంద్రమైన సీతా రామపుంలోని తహసిల్దారు కార్యాల యంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా మహాత్మునికి ఘ న నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దారు ఎంఇకె సుధాక ర్‌రావు మాట్లాడుతు మహాత్మగాంధీ జాతికి చేసిన సేవలను కొనియాడారు.గాందీజి ఆచారించి చూపిన సత్యం అహింస మార్గం సమస్త మానవాళికిఆదర్శమని అన్నారు. నేటియువతకు ఆయన ఆదర్శమని అన్నారు .ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపిమండలాద్యక్షులు చింతంరెడ్డి సుబ్బారెడ్డి,వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి,రామచంద్రయ్య,కర్రాప్రకాష్,బాలినేని ప్రవీణ్ విఆర్‌ఒలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యచరణపై సమీక్ష

సైదాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త మండల పరిధిలోని కొమ్మిపాడు సచివాలయం పరిధిలో మంగళవారం జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు సంబంధించి ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య, ఐసీడీఎస్ సిబ్బందికి ముందస్తు కార్యచరణపై కొమ్మిపాడు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేక్యాంపులను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.ఏవో పురుషొత్తం శివకుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

సైదాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు, అదే విధంగా భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, స్థానిక పోలీసు స్టేషన్‌లో సైదాపురం సచివాలయంలో ప్రభుత్వం కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, ఎస్సై చల్లా వాసు, ఏవో పురుషొత్తం శివకుమార్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉపసర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు నెల్లూరుతో ఎంతో అనుభవం ఉంది

ఉదయగిరి అక్టోబర్ 2 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని పెట్రోల్ బంకు వద్ద గాందీజయంతి సందర్భంగా ఉదయగిరి మండల వైసిపినాయకులు ,కార్ యకర్తలు, జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ మాట్లాడుతు సమాజంలో ప్రతి మనిషి గాంధీచూపిన శాంతి మార్గంలో నడ వాలని శాంతి అనే పధంకు నిర్వచనంగా మహాత్ముని చూపిస్తారని అన్నారు. మన నెల్లూరు జిల్లాకు మహాత్మగాంధీతో ప్రత్యేక మైన అనుబంధం ఉందని 1921లో పల్లిపాడు పినాకిని సత్యగ్రహ ఆశ్రమాన్ని ప్రారంభించి హరిజనలకు గ్రామ ప్రవేశం కల్పించారని అన్నారు.నెల్లూరు టౌన్ హాల్‌లో తిలక్ పోటోను ఆవిష్కరించిన ఆయన 1929,1933లో కావలిలో పర్యటించారని అన్నారు.1946లో చెన్నై వెళుతు బాపూజి టౌన్‌హాల్‌లో మీటింగ్ ఏర్పాటు చేశారని ,విఆర్ కాలేజిలో సభలు నిర్వహించారని తెలిపారు.పొణకా కనకామ్మ స్థాపించిన కస్తూరుబా బాలిక విద్యాలయాన్ని ఆయన ప్రారంభించారని తెలిపారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు గాజుల ఫారుక్ అలీ, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, వైసిపి యువనాయకులు షర్‌పుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థాన భవన సముదాయాల ఆవరణలో స్వచ్ఛభారత్

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కావలి న్యాయ స్థాన భవనాల సముదాయాల ఆవరణలో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ నేతృత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరి గింది . ఈ సందర్భంగా కోర్టుల పరిసర ప్రాంతాల లో శుభ్రంచేశారు. అనంతరం న్యాయమూర్తి యం. శోభ మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా వుంచుకోవాలని కోరారు. దీనివల్ల క్రిములను, చెడు వాతావరణాన్ని పార దోలి చక్కటి వాతావరణం పొందవచ్చునని తెలి పారు. మున్సిపల్ అధికారులు కూడా కోర్టు పరిసర ప్రాంతాలలో శుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మి, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు జి.కృష్ణమోహన్,కె .సురేంద్రరెడ్డి, ఐ.సాయిప్రసాద్, యం.సురేష్, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆద్వర్యంలో జాతిపితి మహాత్మాగాంధీకి ఘన నివాళులు

బుచ్చి అక్టోబర్ 2 ప్రభాతవార్త జాతిపితి మహాత్మగాంధీ 154 వ జయంతిని వాసవీక్లబ్ వారు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతిపితి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్‌నాయకులు ఇను గూరు బాలయ్య, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ కారం శెట్టి సుబ్బా రావు, గాదంశెట్టి శ్రీనివాసులు, రవి, మాజీ అద్యక్షులు సోల్లేటి ప్రభాకర్, దుగ్గి శెట్టి హరినాద్, బచ్చు సుబ్బారావు, చంద్ర తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు జాతిపిత మహాత్మగాంధీ తరతరాలకు ఆదర్శమూర్తి అనికొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసు కోవా లని అన్నారు.

గాంధీజీ తెచ్చిన స్వాతంత్రాన్ని ప్రజలకు దూరం చేస్తున్న సైకో జగన్

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త గాంధీజీ తెచ్చిన స్వాతంత్రాన్ని సైకో జగన్ పాలనలో ప్రజలకు దూరం చేస్తున్నారని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆద్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలు సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకున్నాయి. సత్యమేవ జయతే రిలేనిరాహారదీక్ష శిబిరానికి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగుమాటి మాట్లాడారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎటువంటి మచ్చలేని చంద్రబాబునాయుడుని పాలకపక్షం రాజకీయ కుట్ర చేసి అక్రమంగా అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు.ఆయన త్వరలో కడిగిన ముత్యంలా బయటకి వస్తారని తెలిపారు. జాతిపిత జయంతిని సంతోషంగా జరుపుకోవాల్సిన కార్యక్రమాన్ని నిరసనతో జరుపుకోవడం మన రాష్ట్రంలోని సియం జగన్మోహన్‌రెడ్డి పాలనకు అద్దం పడుతుందని విమర్శించారు. ప్రపంచ దేశాల అధ్యక్షులు మన్ననలు పొం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన మహోన్నతమైన నేత నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. నిరాధారమైన ఆరోపణలతో ఏ సంబంధం లేని ఒక కేసులో ఇరికించి ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైఎస్ఆర్ పార్టీ ఓటమి భయంతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ఒక పక్క చంద్రబాబుకు, మరొక పక్క నారా లోకేష్‌బాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి ఆనందం పొందాల న్నదే తప్ప ఇంకేమి కాదన్నారు. రానున్న రోజుల్లో టిడిపి అధికారం చేపట్టబోతుందని చెప్పారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి తెచ్చిన స్వాతంత్ర్యాన్ని సైకో జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆ స్వాతంత్ర్యాన్ని ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 8 సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన 72 సంవత్సరాల వయసు కలిగిన నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. సియం జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎవరు మాట్లాడినా అక్రమ కేసులు పెట్టి రాష్ట్ర ప్రజలకు స్వాతంత్రం లేకుండా చేస్తున్నారన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ఏ ఒక్క టిడిపి కార్యకర్త కూడా భయపడరని హెచ్చరించారు. చంద్రబాబునాయుడు చలువతోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. వైసిపి ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాల పాలనలో అమరావతిలో ఒక్క బిల్డింగ్ కానీ ఎక్కడా రోడ్డు కాదు కదా తట్ట మట్టి కూడా వేసిన పాపానపోలేదన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక సిగ్గుశరం లేకుండా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని రానున్న రోజుల్లో సియం జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజలు మోతమోగిస్తారని హెచ్చరికలు చేశారు. ఈ దీక్షా శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గ్రంధి యానాదిశెట్టి, పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కావలి రూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రజల ఆరోగ్యమే మహా భాగ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కావలి 8వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్, మాజీ కౌన్సిలర్ షేక్ షాహుల్ తెలిపారు. కావలి 8వ వార్డులోని చింతంవారి వీధిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. వార్డు ప్రజలకు బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు.అనంతరం షాహుల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కావలి పట్టణంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే

టిడిపి నుంచి వైకాపాలో చేరికలు

వెంకటాచలం అక్టోబర్ 2 ప్రభాతవార్త మండల పరిదిలోని పారిచర్లపాడు,కాకుటూరు గ్రామాని కి చెందిన పలు వురు టిడిపి నుంచి వైకాపాలో మం త్రి కాకాణి సమక్షంలో సోమవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారికి మంత్రి కా కాణి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానిం చా రు.అందరుయకలిసియ కట్టుగా పనిచేసి పార్టీ బ లోపేతానికి కృషి చేయలన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉండదని అండగా ఉంటామన్నారు.

గాంధీజీ బాటలో పయనిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త గాంధీజీ బాటలో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి పయనిస్తున్నారని కా వలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ జ యంతి సందర్భంగా సోమవారం కావలి వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రప టానికి, ట్రంకురోడ్డులోని గాంధీ విగ్రప ానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పూల మాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మహాత్మా గాంధీ ఆశయాలు అందరికి ఆదర్శమ న్నా రు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన దేశంలోనే ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గాంధీజీ ఆశయాల బాటలో అందరు పయనించాలన్నారు.మహాత్మా గాంధీ శాంతియుత పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అటువంటి మహనీయుని జయంతి, వర్ధంతిలను ఘనంగా జరుపుకోవడమే కాకుండా భావిభారత పౌరులకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాపూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రాపూరు,అక్టోబరు2ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో సోమవారం జాతిపిత గాంధి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో మండలాధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న గాంధిజీ చిత్రపఠానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింస ద్వారా స్వాతంత్రం సంపాదించేందుకు గాందీజి చేసినకృషి ఎన లేనిదన్నారు. ఉప్పు సత్యాగ్రహం,అహింస వంటి పోరాటాలను ఎన్నో నిర్వహించే మనకు బ్రిటీషు వారి నుండి స్వాతంత్రం తెచ్చిన మహోన్నత వ్యక్తి గాంధీజి అని ఆమె కోనియాడారు.యంపీడీఓ అప్పాజీ, వైసిపిమండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, నాయకులు పుట్టంరెడ్డి క్రిష్ణారెడ్డి, టి.పోలయ్య, కూకటీ పెంచలయ్య, కార్యలయం సిబ్బంది హామీదుల్లా, రాజా తదిత రులున్నారు.

సిద్ధిలేశ్వర కోన నీటి గుండంలో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

రాపూరు,అక్టోబరు2ప్రభాతవార్త ఆదివారం సరదాగా గడిపేందుకు స్నేహితులతో కలసి రాపూరుకు సమీపంలోని వెలుగోండలలో వున్న సిద్ధిలేశ్వర స్వామి వారిఆలయం వద్దకు వచ్చి అక్కడ వున్న నీటి గుండంలో ప్రమాదవశాత్తూ గల్లంతైన ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి పి. ఉజ్వల్ కుమార్ మృతదేహం సోమవారం లభ్యమైంది. రాపూరు ఎస్ఐ మాల్యాద్రీ ఉదయం సిద్ధిలేశ్వర కోన వద్దకు చేరుకోని గజ ఈతగాళ్ల సాయంతోగాలింపు చర్యలు చేపట్టారు. దీంతో నీటి గుండం అడుగు బాగంలో వున్న ఉజ్వల్ కుమార్ మృత దేహం లభ్య మైంది.మృత దేహాన్ని రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతుని తల్లి తండ్రులకు అప్పగించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాల్యాద్రీ తెలిపారు.

మద్యపానం నిషేధించాలంటూ కరమ్‌చంద్ గాంధీకి వినతి

నెల్లూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించా లం టూ గాంధీ జయంతి సంద ర్భంగా నగరంలోని గాంధీ బొ మ్మ సెంటర్‌లో ఉన్న మోహ న్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పూలమాలలు వేసి వినతిపత్రం అందించారు. సోమవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి ఆధ్వ ర్యంలో మద్యపానాన్ని నిషేధించాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపానాన్ని నిషేధిస్తానంటూ మాట ఇచ్చిన జగన్, అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళు దాటుతున్నా దానిని అమలు చేయగా ప్రభుత్వ ఉద్యోగులను బ్రాందీ షాపుల్లో అమ్మకాలు పెట్టి అమ్మిస్తున్న దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. ఆదాయ వనరులను ఎలా వస్తాయో ఆలోచించకుండా మద్యం మీదే ఆధారపడడం బాధాకరమన్నారు. అనంతరం ట్రంక్‌రోడ్డులోని ఖాదీ చేనేత వస్త్ర దుకాణాల్లో ఖాదీ వస్త్రాలను ఆయన కొనుగోలు చేశారు. పలు ఆసుపత్రులను చేరుకుని మద్యానికి బానిసలై ఆరోగ్యం దెబ్బతిన్న రోగులను ఆయన పరామర్శించి, వారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర నా యకుడు పి సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, నమామి గంగే ప్రముఖ్ మిడతల రమేష్, యశ్వంత్ సింగ్, పొట్లూరి శ్రీనివాసులు, ముక్కు రాధాకృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శులు బి శ్రీని వా సులు, యర్రబోలు రాజేష్, గడ్డం విజయ్‌కుమార్, గుడిపాటి నరసింహులునాయుడు, దాసరి ప్రసా ద్‌గౌడ్, డాక్టర్ విజయలక్ష్మి, కోసూరు బాలయ్యగౌడ్, మునిరత్నంనాయుడు, కుడుముల గిరికుమార్‌గౌడ్, రాములు, సాయిశ్రీనివాసులు, బాలకృష్ణమనాయుడు, మునిసురేష్, కోకన్వీనర్ పిడుగు లోకేష్, రాజశేఖర్‌రెడ్డి, నాటకరాణి జయచంద్ర, ప్రవీణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త కుట్టు శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చునని కావలి ఎమ్మెల్యే రా మిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులను అభినందించారు. బాగా శిక్షణ పొందిన పది మహిళలకు 10 కుట్టుమిషన్లు వితరణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకటించారు. ఎమ్మెల్యే స్పూర్తితో ఐదు కుట్టు మిషన్లు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, ఒక కుట్టు మిషన్‌ను ఎ.వి.కృష్ణారావు, ఒక కుట్టుమిషన్‌ను ప్రమోద్ వితరణ చేస్తామని చెప్పడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, మాజీ కౌన్సిలర్ కలికి శ్రీనివాసులురెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య, సహాధ్యక్షులు రవికుమార్, కార్య దర్శి సాయిరాంసింగ్, కోశాధికారి వెంకయ్య, ఉపాధ్యక్షులు రఘురామయ్య, కాలేషా, ఆదిశేషులు, శారద, సుకన్య, జమున, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కావలిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

కావలి, అక్టోబరు 2 ప్రభాతవార్త కావలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలో రద్దీ వుండే పలు రోడ్లను సోమవారం డిఎస్పీ వెంకట రమణ పరిశీలించారు. రోడ్డులోకి వచ్చిన పలు షాపుల యజ మానులతో డిఎస్పీ మాట్లాడి తగిన సూచనలు ఇచ్చారు. భారీ వాహనాలు తిరిగే క్రమంలో రోడ్డులోకి వచ్చిన షాపుల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారికి తెలిపారు. అంతేకాకుండా షాపులకు సంబంధించిన సామాన్లు,వస్తువులు షాపుల బయట పెట్టకుండా వుండాలని హెచ్చరించారు. కావలి పట్టణంలో వాహనాలు తిరిగే పలుచోట్ల ఈ విధమైన ఇబ్బందులు వున్నందున షాపుల బాధ్యులతో మాట్లాడతామని తెలిపారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు జగన్మోహన్‌రెడ్డి

కొడవలూరు అక్టోబర్ 02 ప్రభాతవార్త: గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చాలా మంది ముఖ్యమంత్రులు పరిపాలించారు, కొత్త రాష్ట్రంలో చంద్రబాబు కూడా పరిపా లించారు. అయితే రైతుల మీద దృష్టి పెట్టి, రైతులు బాగుంటే మనమందరం బాగుం టాం, రైతు కళ్ళలో సంతోషం చూడాలి అని రైతు కొరకు అనేక పథకాలు తెచ్చిన, రైతు బాంధవుడుగా నిలిచిన, ఏకైక ము ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్ల పరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అధ్వర్యంలో జగనన్న భూరక్ష...భూహక్కు పథకం కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్‌బుక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి పురస్కరించుకోని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని కమ్మపాలెం, యల్లాయపాలెం, మనేగుంట గ్రామపంచాయితీ సంబంధించిన పాస్‌బుక్కులను అయన చేతుల మీదగా ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా, ఏ ముఖ్యమంతి చేయని విధంగా ప్రధానంగా చుక్కల భూములు మరియు భూముల రిసర్వే అనే రెండు అంశాలను రైతుల క్షేమం కొరకు అమలు పరిచిన ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అని వెల్లడించారు. రైతు బాధవుడు కాబట్టి రైతులను చుక్కల భూముల 22ఎ నుండి విముక్తి చేయాలిని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. , రైతుల కొరకు అహర్నిశలు శ్రమించే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలి రైతులందరు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, తహసీల్దారు రమాదేవి, ఎంపిడీవో సుబ్రహ్మణ్యం, డిటి మల్లికార్జున్, కార్యదర్శిలు, విఆర్‌వోలు, మండల కన్వీనర్ గంధం వెంకటశేష్యయ్య, ఎంపిపి గాలిజ్యోతి, స్థానిక నాయకులు ఇసనాక సునీల్‌రెడ్డి, కరిముల్లా, కొండా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశ్రమంలో మహాత్మా గాంధీ 154 వ జయంతి వేడుకలు

ఇందుకూరుపేట,అక్టోబర్2,ప్రభాతవార్త ఇందుకూరుపేట గాంధీ ఆశ్రమంలో ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ రెడ్ క్రాస్ వైస్ చైర్మ న్ దామిశెట్టి సుధీర్‌నాయు డు ,రచయిత నాగసూరి వేణుగోపాల్, రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర్‌చటర్జీ,నాబర్డ్ డిడిఎం రవిసింగ్,మహాత్మాగాంధీ విగ్రహానికి, పోనక,కనకమ్మ విగ్రహా లకు ఖాదీ వస్త్రము,పూలమాలలు సమర్పించారు.అనంతరం రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుదీర్‌నాయుడు మాట్లాడుతూ శాంతి,అహింసలే ఆయుధంగా బ్రిటిషర్లతో పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప స్వాతంత్రోద్యమ నేత మహాత్మాగాంధీ. 1915లో భారత్ తిరిగి వచ్చాక అనతి కాలంలో ఆయన జాతీయ నాయకుడిగా ఎదిగారు.శాంతియుత పోరాటంతో బ్రిటిషర్ల వెన్నులో వణుకు పుట్టించారు.ఇలాంటి మహోన్నత వ్యక్తుల గురించి వారి నడయాడిన ప్రదేశంలో వారిని స్మరించుకోవడం మన అదృష్టమని ఆయన తెలియజేశారు.కోకన్వీనర్ నెల్లూరు రవీంద్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆశ్రమంలో పూర్తి చరిత్రను అందరికీ తెలియజేశారు.ఆశ్రమ అడ్వైజర్ రెడ్‌క్రాస్ ఎంసి మెంబర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి,అహింసలే ఆయుధంగా బ్రిటిషర్ల గుండెల్లో వణుకు పుట్టించి పోరాటం చేసి విజయంసాధించిన ఘనత మహాత్మాగాంధీకే దక్కిందన్నారు.ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్ మాట్లాడుతూ మహాత్ముడి ఎన్నో విషయాల గురించి పిల్లలకు చక్కగా వివరించారు.అనంతరం తిరుపతి గాంధీ వేసినటువంటి గాంధీ వేషం,వనజ గీసిన గాంధీజీ ముగ్గుల ప్రద్‌ర్శన ప్రత్యేక ఆకర్షణగా సంతరించుకుంది.అనంతరం గాంధీ జ యంతి ,వర్ధంతిలా శాశ్వత అన్నదాతలు సిఆర్ రెడ్డి,అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో రెడ్‌క్రాస్ ఎంసీ నెంబర్ నేతా జీ,సుబ్బారెడ్డి,బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అజిబాబు,గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం సుమం త్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి,గంపల మంజుల,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికట్టు రాజే శ్వరి,కరణం సుభా షిణి,విజయశ్రీ,అల్లాబక్షు,రెడ్‌క్రాస్ చైర్మన్ ఎనియస్ రైతు ఉద్యమ నాయకుడు కోటిరెడ్డి ,కొమరిక ప్రభాకర్‌రెడ్డి తదితర నాయకులు స్కూల్ విద్యార్థులు,గ్రామస్తులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లా ఐసీడీయస్ పీడీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నెల్లూరుటౌన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఐసీడీయస్ ప్రాజెక్టు డైరెక్టర్ వారి కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.హేనసుజన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులంర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా ఏదైనా సాధించవ చ్చునని చాటిచెప్పిన వ్యక్తి గాంధీజీ అన్నారు. యుద్ధాలు, దండయాత్రలతో కొట్టుకు చస్తున్న ప్రపంచమంతా కూడా నేడు గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందు కోసమే అక్టోబర్ 2న ఐక్య రాజ్య సమితిలో ప్రపంచ అహింసా దినోత్సవముగా ప్రకటించిందని, ఇది భారతీయులందరూ గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ, శరణ్య, సురేష్, సమత, శకుంతల, సంపూర్ణ, లక్ష్మీబాయ్, ఐసీడీయస్ సిబ్బం ది, వైసీపీఎస్ సిబ్బంది, ఓఎస్‌సి సిబ్బంది, చిల్డ్రన్ హోం, బాలికలు శిశు గృహ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు. అనంతరం అందరికీ చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

స్పెషల్ డ్రైవ్‌లో 9 మంది వీధి బాలల గుర్తింపు

నెల్లూరుటౌన్, అక్టోబర్ 2, ప్రభా తవార్త: గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం నెల్లూరు నగర పరిధిలోని వీధి బాలల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టామని తొలి రోజు 9 మంది వీధి బాలలను గుర్తించడం జరిగిందని జిల్లా బాలల సంరక్షణ అది కారి బి.సురేష్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ఈ నెల 10వ తేది వరకు ప్రతి రోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. హోటళ్ళు, దుకాణాలు, పారిశ్రామ వాడల్లో బాలలను పనికి పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం తెలిస్తే తనకు తెలియజేయాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. వీధి బాలలకు, బాల కార్మికులకు సంబంధించిన ప్రత్యేక డ్రైవ్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు ఐసీపీఎస్ ద్వారా అన్ని శాఖల సమన్వయంతో సోమవారం ఇందిరమ్మ కాలనీ, నెల్లూరు నందు వీధి బాలలకు, బాల కార్మి కులకు సంబంధించి డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో 9 మంది బాలలను రెస్క్యూ చేసి సిడ బ్ల్యూసి ముందు హాజరుపరచి బాలలను వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల ఐసీబీయస్ సిబ్బంది పావనికుమారి, రత్నం, శైలజ, సుమ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశయసాధనకోసం యువత పాటుపడాలి

నెల్లూరు,అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య జాతి పిత మహాత్యాగాంధీ ఆశయ సాధనకోసం యెవత పాటుపడాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. గాంధీజయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని స్థానిక గాంధీవిగ్రహానికి ఆయన జనసేన పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘంనగా వివాళులర్పించారు. ఈ సందర్భంగా గనుకుల కిషోర్ మాట్లాడుతు విలాసవంతమైన జీవితాన్ని, 15వేల డాలర్లు సంపాదించగల జీవనాన్ని వదులుకుని పేదల కష్టాలుకడతేర్చేందుకు సాదారణ జీవనం గడిపిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కోనియాడారు. ఆయన చూపిన అహింసమారం ప్రపంచానికే మార్గద్శమైందని తెలిపారు. ఆదే మార్గంలో తన విలాసవంతమైన జీవినాన్ని త్యాగం చేసి ప్రజలకు మంచి చేయ్యాలని తమ అధినేత పవన్ కళా ్యణ్ ప్రజా జీవితంలోకి వచ్చారన్నారు. తమకు రానున న్న ఎన్నికలోల ప్రజా ప్రభుత్వం స్థాపించేందుకు అవకాశం ఇవ్వలని కోరారు. గతంలో స్వతంత్ర సమరయోదులకు ఇచ్చిన భూములను నేడు కోవూరు మండలంలో జగనన్న ప్రభుత్వం రిసర్వేల పేరుతో వెనక్కి లాక్కునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే స్వరాజ్యం వచ్చినట్లు అని గాంధీ చెప్పారని ప్రస్తుతం నగరంలో ఆపర్తితి లేదన్నారు. అన్నమయ్య సర్కిల్‌లో నిత్యం తాగుబోతుల వీరంగం జరుగుతున్నా అరికట్టలేకపోతున్నారని నగరంలో క్రైం రేటు భారీగా పెరిగిందన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర అబివృద్ధికి ఎంతో కీలకమని అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమశాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధామాధవ్, వీర మహిళలు హైమావతి, రేణుక, నాయకులు ప్రశాంత్‌గౌడ్, షాజహాన్, వెంకీ, కేశవ్, శ్రీను, వర్షన్, వర తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం డే'

నెల్లూరు,అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య ఏపీయూడబ్ల్యూజే జిల్లాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో సేవ్ జర్నలిజం డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వల్లూరు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రమేష్‌లు మాట్లాడుతు ఐజేయూ ఆదేశాల మేరకు నేడు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపటం జరిగిందన్నారు. జర్నలిస్టులు వారి వారి న్యాయమైన డిమాండ్స్ సాధనకోసం దేశవ్యాప్తంగా నేడు సేవ్ జర్నలిజం డేను చేపట్టడం జరిగిందన్నారు. విలేకరులపై నిత్యం పనిభారం పెరిగిపోయిందన్నారు. సోషల్ మీడియా విస్తరణతో అనేక సవాళ్లు ఎదుర్కొంటూ విధులు నిర్వహించాల్సి వస్తుందని, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతుంటే రా ష్ట్రంలో అక్రిడేషన్స్ సంఖ్య తగ్గిపోవటం బాధారకరమని, సుమారు 12000 వేలంది అర్హత కలిగిన జర్నలిస్టులకు నేడు అక్రిడేషన్ అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కరోనాలో మరణించిన విలేకరుల కుటుంబాలకు రూ.5లక్షల నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం జిఓ విడుదల చేసినా నేటికి ఆ నగదు బాధిత కుటుంబాలకు అందలేదన్నారు. జర్నలిస్టులపై నానాటికి ధాడులు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకుప్రత్యేక చట్టాలను ఏర్పాటుచేసి కఠినంగా అమలు చేయ్యాలని కోరారు. గతంలో మాదిరిగానే విలేకర్లకు రైల్వేపాసులు మంజూరు చేయ్యాలన్నారు. అందని ద్రాక్షలాగా మిగిలిపోయిన జర్నలిస్టుల నివాస స్థలాలను తక్షణం మం జూరు చేయ్యాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈమేరకు వినతి పత్రాన్ని గాంధీజి విగ్రహానికి అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ.జయ ప్రకాష్, సామ్నా జిల్లా అధ్యక్షులు రామమూర్తి, సహాయ కార్యదర్శి చెవుల నరేంద్ర బాబు, కోశాధికారి హనోక్, సభ్యులు ప్రతాప్, నర్సింహులు, గోపినాథ్, శేఖర్‌బాబు, జ్యోతి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో గాంధీజీకి ఘననివాళి

నెల్లూరు,అక్టోబరు2 ప్రభాతవార్త-విద్య గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం జనసేన పార్టీ నగర అ ధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో సోమ వారం నగరంలోని స్థానిక గాంధీబోమ్మ సెంటర్‌లో గాం ధీ విగ్రహానికి పూలపాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు గాంధీజి ఆశయసాధనకు యువత పాటుపడాలని పిలు పునిచ్చారు. అహింసే ఆయుధంగా ఓర్పు,నేర్పులతో బ్రిటిషర్లపై పోరాడి దేశానికి స్వతంత్రం సాధించిన ఘన త భాపూజీకే దక్కుతుందన్నారు. ఆచన చూపించిన మా ర్గం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. ఆ మహనీయుల త్యాగఫలాలలను నేడు మనం అనుభ విస్తున్నామని ,దీనిని అందరూ కృతజ్ఞత కలిగి, దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో నాయకులు సందరరామిరెడ్డి, షేక్.ఆలియా, జగదీష్‌రెడ్డి, పవన్‌యాదవ్,అనుదీప్‌రెడ్డి, అజయ్‌బా బు, శ్రీనివాస్‌ముదిరాజ్, ఉదయ్‌కిరణ్, జీవన్, మాధవ్,వెంకటేశ్వర్లు, ప్రవీణ్, కిషోర్, సిసింద్రీ పాల్గొన్నారు.

ఎన్‌జీవో హోమ్‌లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ఎన్జీ వోస్ అసోసియేషన్ భవనంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మ న్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకట స్వామిల అధ్యక్షతన మ హాత్మాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా జయంతి వేడుకలను నెల్లూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గాంధీజీ గుజరాత్‌లోని పోరుబందర్ అనే గ్రామంలో పుత్లీబాయ్, కరంచంద్ గాంధీ అనే దంపతులకు 1869 అక్టోబరు 2వ తేదీన జన్మించారని, గాంధీజీ చిన్ననాటి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని, ఆయన అహింస సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను ఈ ప్రపంచానికి పరిచయం చేసిన మ